# ముక్కుకాయకు చెప్పుదెబ్బ

తాళ్ళూరు నాగేశ్వరరావు



తని ముఖం చూస్తే - పొగ చూరిన గోడ గుర్తుకు వొస్తుంది; అతని జుట్టుచూస్తే - బ్బరికాయమీద పీచు జ్ఞాపకానికొస్తుంది; ని చెవులుచూస్తే - చిన్న ఏనుగు స్ఫురణ సుంది; అతని కళ్లుచూస్తే - గూటిలోని గూబ గుండెలో మేకులాగ పొడుచు స్తుంది; అతని ముక్కుచూస్తే - పోలీసుపిట్ట సులో మెదులుతుంది; అతని మెడచూస్తే - లకోసం జపంచేసే కొంగ బుర్రలో లుతుంది. అతన్ని దూరాన్నుంచి చూస్తే - లురాలి ఎండిపోయిన చిన్న చెట్టు రోడ్డు వ నడిచి వొస్తున్నట్టుగా వుంటుంది!

చిన్నపిల్లలు - అతన్ని చూస్తే, దడుచు టారు. వాళ్ళ మొల్రతాళ్లకు ఆంజనే ల బిళ్లలు కట్టే అగత్యం కలుగుతుంది.' పెద్దవాళ్లు - అతన్ని చూస్తే, డొక్కుం సు; జింజర్ సోడా త్రాగే అవసరం డుతుంది!

ఆఫ్రికాఖండపు మహారణ్యాలో - ంటి మనుషులుంటారంటే నమ్మవచ్చు. అతను ఆఫ్రికాలో పుట్టలేదు. ఆంధ్ర వడిగడ్డమీదే పుట్టాడు; ఆంధ్రదేశం లే పెరిగాడు; ఆంధ్రదేశంలోనే బ్రొట్ట సుకుంటున్నాడు. అతను రాజకీయనాయ కాకపోయినప్పటికీ, సినిమాల్లో లు వేయకపోయినప్పటికీ, రేడియోలో డకపోయినప్పటికీ-అతన్ని చాలమంది రు; రైవడా ఇంజన్ నిట్టూర్పు విడిచి గా వుండే అతని గొంతును చాలా విన్నారు.

ంధ్రదేశంలో - ఏ ఊళ్ళో పుట్టాడో, తల్లి ఈ పుడమిమీదికి అతణ్ణి దిగుమతి డో - వివరాలు తెలీవు. ఎవరైనా గా 'నువ్వు ఎక్కడ పుట్టావు?' అని తే - 'భూమిమీద' అంటాడు ముక్త ; 'నీతల్లి ఎవరు?' అంటే 'భారతమాత' డు ముఖంపైన నీళ్లుచల్లినట్టుగా. కాని వనికి అతీతుడుకాడు. ఎవ్వరికీ కాకుండా వుండడు. వీధుల్లో దుమ్ములో పొర్లాడే చిత్తుకాగితం - అతని జీవితం. అతను-అతి సామాన్యుడు; నిరుపేద; దేశద్రిమ్మరి; దొంగ; బిచ్చగాడు; మోసగాడు; గజటక్కరి; దుర్మార్గుడు—! విజయవాడ వీధుల్లో నిత్యమూ అగుపడుతూనే వుంటాడు. గుర్తుకు తెచ్చుకోండి.—

పొగమారిన గోడలాంటి ముఖమూ,
కొబ్బరికాయ పీచులాంటి జుట్టూ,
చిన్న ఏనుగు చెవుల్లాంటి చెవులూ,
గూటిలోని గుడ్లగూబ కళ్లలాంటి కళ్లూ,
పోలీసుపిట్ట ముక్కులాంటి ముక్కూ,
కొంగమెడలాంటి మెడా,
ఎండిపోయిన చెట్టులాంటి మనిషీ!

ఇంకా మనస్సులో అతనిరూపు మెదలక పోతే—మరికొన్ని లక్షణాలు. గుర్తుకు తెచ్చుకొనేందుకు బాగా ప్రయత్నించండి. వొంటిమీద గాలి ధారాళంగాపీ చెందు కుప యోగపడేట్టు కిటికీలుగల, ఎంతటి దురంధరుడైనా ఇట్టే కలిసిపోయేట్టు కంపుగొట్టే చొక్కా, రోడ్డుమీద దుమ్ములో అహర్నిశమూ వేళ్లాడే చినిగిన పైజమా ధరిస్తాడు. మెడలో తెల్లపూసలదండ వుంటుంది. నుదురుమీద అర్థరూపాయంత చిన్న బిడ్డ నొప్పితేలూకు మచ్చవుంటుంది. ఎప్పుడూ నవ్వుతూనో, వాగుతూనో, ఆలోచిస్తూనో - ఉంటాడు. ఈ సరికి—జ్ఞాపకానికి వొచ్చే వుంటాడతను. అవును కాదూ. లేకపోతే - ఇంకో మెట్టు ఆలోచించి చూడండి!

అతని దైనికచర్యలు—కాఫీ హోటళ్ల ముందు కానీ, అర్థణా అడుక్కోవడం; వీధులవెంట పిచ్చివాడిగా తిరగడం; స్టేషన్లలో, బస్సుస్టాండులో కూలివాడుగా పెట్టెలుమోయడం; వీలుగావుంటే పెట్టెలు ఎత్తుకుపోవడం; మోసంచేయడం; దొంగతనం చేయడం; దొరతనంగా వస్తువులంతా పటుకెళ్లడం—ఇలాంటి పెన్నో!

అతని పేరేమిటో తెలుసా!

తెలీదు.

నాకూ తెలీదు.

కాని, అతనికేదో పేరువుండి వుంటుంది. పుట్టగానే నామకరణ మహోత్సవం చేయక పోయినా, ఆ తల్లి ముద్దుగా—పేరుపెట్టి వుంటుంది అతనికి. పేరు లేకపోతే-జనాభా లెక్కలోకి రాదు. కాని అతను 1951 లో జరిపిన జనాభాలెక్కలో ఉన్నాడు. అతని పేరు పోలీసులకు తెలుసు; అతని స్నేహితులకు తెలుసు. వాళ్లని కనుక్కోలేదు నేను. అతని పేరేదైనా ఇబ్బందిలేదని భావించవొచ్చు. మాటవరసకు అతన్ని—మల్లన్న అని పిలుదాం!

మల్లన్న జీవితచరిత్రలో ఒకనాటిసాయంకాలం జరిగిన సంఘటనచుట్టూ - ఈకథానిక తిరుగుతుంది.

* * *


విజయవాడ, గవర్నరుపేటలో—ఏలూరు రోడ్డుమీద సాయంత్రపుయెండ ఏడ్పుముఖం కడుక్కున్నటుగా పడుతోంది.

కాలంపడుతున్నాన్న దనడానికినిదర్శనంగా—రోడ్డు సందడిగా ఉంది. మదరాసులో మౌంటురోడ్డూ, హైదరాబాదులో సులాను బజారూ, విజయవాడలో ఏలూరురోడ్డూ - ప్రతిసాయంత్రమూ విరహవేదనలో వొళ్లు విరుచుకుంటూన్న కన్యల్లాగ వుంటాయి. తాము విజయవాడలోనే వుంటున్నామనే ఉనికిని బయటవేసికొనేందుకు—చాలమంది రోజూ సాయంత్రం ఆ రోడ్డుకువొచ్చి 'హాజరు' వేయించుకుని పోతూవుంటారు. సిటీ బస్సుల్లో ఎక్కే అమ్మాయిల్ని చూసేందుకు ఎక్కడెక్కడి అబ్బాయిలంతా-సాయంత్రాలు అక్కడికి చేరతారు.

వనులమీద, వ్యవహారాలమీద
జీవం సంగతి చెప్పనక్కర్లేదు.
మహల్ 'హోటలుముందు సాయంత్రం
గంటలనించీ నిలబడ్డమల్లన్న, గడియా
మ్మ్మల్లు అయిదుమీదకు బలవంతాన
రేప్పటికి, విసుగత్తి — పొగచూరిన
కున్న పుస్తకాలు పూజేట్టు ముఖం
యుకున్నాడు. ఉన్నవాళ్లు నశించాలని
చెపుతూన్నట్టుగా ఉఫుక్కన
వేగాడు నేలమీద. అరచేతుల
న్నాడు. అతు వయా పైసలుకూడా

— ఛీ. ఛీ. వెధవమనుషులు! వెధవ
వెధవ బతుకు! రెండుగంటలసేపు
ట్టులాగ నిలబడి, రాబందులాగ కళ్ళు
గోంద్రుకప్పలాగ నోరు తెరచి —
య్యా! బాబూ! ఒక్క కానీ, అని
తే, అరు వయా పైసలుకూడా
మనుషుల్లో ధర్మబుద్ధి నశిస్తూంది.
పెరిగినకొద్దీ - ధర్మం అడుగంటు
లక్షలతో మేడలు కట్టినవాళ్లూ,
పుల పైన పడుకొనేవాళ్లూ, నల్ల
తిరిగేవాళ్లూ, బానపొట్టలు పెంచే
ఒక్క కానీ ఎందుకు ధర్మం చేయ
? ఎన్ని కోట్ల కానీలు ధర్మం చేస్తే
తుంది? ధర్మంచేస్తే పుణ్యం
ని వేదాలూ, శాస్త్రాలూ, పురా
చెప్పాయిగదా! అట్లా ఏకెందుకు
? ధనం ఉండగానే పుణ్యాత్ము
రా? ఆ ధనం తనలాంటివాళ్లకు విర
తే పుణ్యం పరుగెత్తుకుంటూ
కావిలించుకుంటుంది. ఆ మాత్రం
ఈ బానపొట్టల కెందుకు లేకపో
? హోటల్లోకి వెళ్లి - ఇడ్లీలూ, పెస
మైసూర్ పాకం, గులాబ్ జామ్‌లు,
పేమ్యపాయసమూ తింటారుగదా.
చ్చాక —'కానీ' ధర్మంగా పార
దరూ!

ఇట్లా హోటళ్లముందు 'అయ్యా!
' అంటూ నిలబడితే, లాభం లేదు.
లో డబ్బు సంపాదించాలంటే
నూటిగా పోవటం కాదు.
చాకొక్క లొడుక్కొని, మోసపు
ట్టుకొని దొంగనవ్వు పెదాలమీద
నిల్వజేసికొని, టక్కరి
రితనపు చెప్పులతో
దుక్కని - పద్మ
వ్యూహంలో జొర
బడాలి. స్వార్థానికి
మోసం ముందు.
మోసానికి టక్కరి



# ★ కుక్కకాటుకు చెప్పుదెబ్బ ★

తనం బాణంకి టక్కరితనానికి చెప్పుదెబ్బ పశ్చాత్తాపం. తను ఈనాటినించీ బిచ్చగాడిగా లోకం ఎదుట తల యెత్తరాదు. తనకి తెలివి లేదా? మోసం చేయడం చేతకాదా? టక్కరితనంలో నేర్పు లేదా? దొంగతనంలో డిగ్రీ లేదా? దుర్మార్గంలో సాహసం లేదా?—ఇన్ని లక్షణాలు గలవాడు ఈ లోకంలో కిరీటంలేని చక్రవర్తిలాగా, మీసాల్లేని జమీందారు బిడ్డగా బ్రతకొచ్చు.' తనెందుకు బ్రతకకూడదు? తనెందుకు హోటల్లో కడుపునిండా ఇడ్లీలూ, సేమ్యాపాయసాలూ తినగూడదు? తనెందుకు పెదాలు మంటపుట్టేట్టు గోల్డుఫ్లేక్ సిగరెట్లు కాల్చకూడదు? తనెందుకు పాములాగ మెరిసిపోయే కార్లలో తిరగకూడదు? తనెందుకు షార్క్‌స్కిన్ బుష్‌కోటూ, ఉలెన్ ప్యాంటూ వేసుకోకూడదు? తనెందుకు పట్టు పరుపుపైన, పచ్చ దీపం క్రింద పడుకోరాదు? తనెందుకు సిల్కుగుడ్డను వలిచి వేసినట్టు, వయస్సులోవున్న ఆడదాన్ని అనుభవించకూడదూ!

నవ్వుకున్నాడు మల్లన్న ఆకాశంలో పక్షి ఎగిరినంత స్వేచ్ఛగా. ఎదురుగ్గా ఉన్న బిచ్చగత్తెకేసి చూశాడు, బాకు దూసుకుపోయినట్టుగా.

ఒక తుమ్మమొద్దును పోలిన శరీరం దొర్లుకుంటూ హోటల్లోంచి వొచ్చి, పళ్ళు యికిలించి-ఆ బిచ్చగత్తె చేతిలో నయాపైస వేసి సంతృప్తిగా నవ్వి రోడ్డుపైకి వెళ్ళింది వెనకనించి నెట్టిన రోడ్డు రోలరులాగా.

మల్లన్నలోని 'అహం' అతన్ని ఎత్తిపొడిచింది. 'అవురా! ఎంతటి అన్యాయం!' అని కేక పెట్టింది గుండె.

ఈ ధర్మాత్ములకి కూడా ఇంత పక్షపాతం ఎందుకో! ఆడదానికి ధర్మంచేస్తే-ఎక్కువ పుణ్యమా? ఉహూఁ! ఆ తుమ్మమొద్దుకు ఆడదానిచేతులో నయాపైసా పెట్టడం ఎక్కువ సంతృప్తి.' ఏం అంత కక్కుర్తి కలవాడు ఒక పచ్చకౌగిలం తనది కాదనుకుంటే-ఉయ్యాలా, జంపాలా వూగొచ్చుగా! మనుషుల్లో వయస్సుమళ్ళినా ఈ అల్పత్వం చావదు! ఆడదాని అందాన్ని చూసి ఉద్యోగాలిచ్చేవాళ్ళూ, పనిమనిషిగా పెట్టుకునేవాళ్ళూ, ధరలు తక్కువగా చెప్పేవాళ్ళూ, మూగవాళ్ళుగా మారేవాళ్ళూ-అంతా ఒకే రోగంతో బాధపడేవాళ్ళే! స్వాతంత్ర్యం వొచ్చినా, నాగరీకత పెరిగినా, దేశంలో ఎంతో మార్పువొచ్చినా-ఈ అల్పత్వం మనుషుల్లో పోలేదు; బిచ్చగాళ్ళ పరిస్థితిలో అభివృద్ధిలేదు. దేశంలోని బిచ్చగాళ్ళంతా ఒక సంఘంగా యేర్పడి, తనని నాయకుడిగా ఎన్నుకొని-ఈ డబ్బుగలవాళ్ళతో పోరాడమంటే, నా సామిరంగ-మూడోనాటికి బిచ్చగాళ్ళంతా లక్షాధికార్లు కారూ! మేడలన్నీ బొమ్మలాగ పడిపోవూ! బొమ్మలన్నీ మేడలు కావూ!... తను బిచ్చగాడు కాదుగా ఇకనించీ!

హోటల్లోంచి ఒక సిల్కు లాల్చీ తాపీగా వొస్తూంటే మల్లన్న ఆలోచనల గొలుసును పుటుక్కన త్రెంచి-'బాబూ! ఒక్కకానీ-'అన్నాడు కడుపు చేత్తో పట్టుకొని ఆకలినంతా ముఖంలో చూపెడుతూ.

ఆ సిల్కు లాల్చీ ఉంగరాల చేత్తో "ఫో, ఫో" అని విదిలించి వేసింది గొంగళి పురుగును విదిలించినట్టు.

సాయంత్రపు ఎండకు చేతిఉంగరాల్లోని ఎరుపూ, పచ్చా రాళ్ళు — ఇంద్రధనుస్సు రంగుల్లా, సినిమాతారల హృదయాల్లోని సంతోషంలా మెరిశాయి.

ఆ ఉంగరపుచేతిని చూడగానే-మల్లన్న ప్రాణం గాలిలో తేలియాడింది.

"బాబూ! ఒక్కకానీ—"

"పోరా! వెధవా! దుండుముక్కలా ఉన్నావు. కూలీనాలీ చేసికోలేవూ?" అన్నాడు ఆ సిల్కులాల్చీ వేసుకొన్న షోకిల్లా పురుషుడు కొరాకిల్లీకోసం కిళ్ళీబడ్డీ దగ్గరకు వెళుతూ.

'తమ కళ్ళకు నేను దుండుముక్కలా కనిపించాను బాబూ!' అనుకున్నాడు మల్లన్న.

సిల్కులాల్చీ-ప్లేయర్సు సిగరెట్టునోట్లో పెట్టుకొని, ఉంగరాలచేత్తో అగిపుల్లగీస్తోంది.

మల్లన్న కళ్ళన్నీ-ఆ ఉంగరాలమీదే!

మల్లన్న మనస్సంతా-ఆ ఉంగరాలమీదే!

ఏ క్షణంలో ఏంజరుగుతుందో ఎవ్వరికీ తెలీదు-ఇది పదహారణాల సత్యం.

ఆ సిల్కులాల్చీ షోకిల్లా పురుషుడు—వొయ్యారంగా సిగరెట్టు కాల్చుకొని, విసరి అగిపుల్ల మురుగుకాల్వలోకి వేయగా-వ్రేలిన ఉన్న ఎర్రరాయి ఉంగరం కాస్తా అగ్గిపుల్లతో పాటు కాల్వలోకి దూకింది.

"అరె...రె...ఉంగరం మురుక్కాలవలో పడిందే!" సిల్కులాల్చీ మనస్సు రెపరెపలాడింది.

కిళ్ళీబడ్డీ యజమాని ఒక్కవూపున బడ్డీదిగాడు. మబ్బులు ఆకాశంలో కమ్ముకున్నట్టు—ఏలూరు రోడ్డులోని జనం చాలమంది ఆ మురుగుకాల్వచుట్టూ చేరారు.

మల్లన్నకూడా ఆ గుంపులో జొరబడ్డాడు.

సిల్కులాల్చీ మురుగుకాల్వ నీటిలో చూసింది. చూస్తూండగానే బంగారపు ఉంగరం బావిలోపడ్డ శనగగింజలా, కాలువ అడుక్కుపోయింది.

ఇంకా సిల్కులాల్చీ - 'అరె...రె...' అంటూనే ఉంది.

మురుగుకాల్వలోకి ఎవరు దిగుతారు?-వందరూపాయల ఉంగరం? ఎవరుతీస్తారు?

సిల్కులాల్చీ జనంకేసి చూసింది. ఎవరిమటుకు వాళ్ళు-దుర్గంధాన్ని భరించలేక ముక్కులకు అడ్డుపెట్టుకున్నారు.

మల్లన్న వీరుడిలా ముందుకొచ్చాడు. సిల్కులాల్చీవంక సూటిగా చూశాడు.

సిల్కులాల్చీ తల ఎగుర వేసింది.

మల్లన్న కళ్ళు 'సై' అన్నాయి.

"రూపాయి యిస్తాను. మురుగుకాల్వలో దిగి ఉంగరంతీయి."

మల్లన్న 'రూపాయి' పేరు వినగానే ఎగిరిదూకాడు-మురుగుకాల్వలోకి. దుర్గంధం హెచ్చి గాలిలో పెచ్చుపెరిగింది. జనం చల్లాచెదరైంది. ముక్కులు నలుపుకుంటూ. సిల్కులాల్చీమటుకు మురుగుకాల్వ చెంతనే నిలబడింది-దీక్షగా చూస్తూ.

'రూపాయి! రూపాయి' అనుకుంటూ మల్లన్న మురుగుకాల్వ కెలుకుతున్నాడు కించిత్తుకూడా అసహ్యాన్ని పొందకుండా. ఇంకా గట్టుమీద నలుగురైదుగురు మనుషులున్నారు. ఆ నలుగురైదుగురిలో ఒకళ్ళిద్దరు-


## ఇది ఆలోచించారా

మన పిల్లల్ని ఆలోచించి మరీ చదివించాలి. సంపాదనకు వైద్యం, యింజనీరింగు, వృత్తి, విద్యలు చాల మంచివి. అందరు చదవటానికి వీలైనవి, 20 రకాల వైద్య విద్యలు, 32 రకాల యింజనీరింగు విద్యలు, 84 రకాల వృత్తి విద్య లున్నాయి. మెట్రిక్కు, ఇంటరు, బి.ఏ., యం.ఏ. యింట్లో చదివి ప్రయివేటుగా పబ్లిక్కు పరీక్షలకు వెళ్ళుటకు వీలైన కొన్ని విశ్వవిద్యాలయాలు మనదేశంలో ఉన్నాయి. 6 నెలల్లో యింగ్లీషు వైద్యంలో తర్ఫీదు యిచ్చి గ్రామవైద్యులుగా తయారు చేయుటకు ప్రతి జిలాలోను వసతు లున్నాయి. హోమియోపతి, శిద్ధ, యునాని, ఆయుర్వేదాలలో సులభంగా డాక్టర్ని చేసే కేంద్రా లున్నాయి. ఈవివరాలన్నీ ఎ. యస్. మూర్తి యం.ఏ. వ్రాసిన విద్యాదర్శిని అనే 320 పేజీల పుస్తకంలో పూర్తిగా ఉన్నాయి. మీకు చాలా ఉపయోగించే పుస్తకం. వి. పి. ఖర్చులతో వెల రూ. 5. మూర్తి & వినాయకం, పీటర్సురోడ్డు,మద్రాసు-14కు వ్రాయండి.

SWASTIK

మలన్న తెగువ చెందిన రాతలే! అందరూ ఆసక్తిగా కాల్వలోకి చూస్తున్నారు.

మలన్న చేతి మునివేళ్ళకు ఎర్రరాయి ఉంగరం తగిలింది. ముఖం సంతోషంతో ఎర్రబడింది. విజయవంతంగా ముఖం ఎత్తి ఉంగరం చూపుదామనుకున్నాడు. కాని బుర్రలో మెరుపులా బుల్లిఆలోచన మొలకెత్తింది.

—ఈ వుంగరాన్ని తను ఈ మురుగు కాల్వలోని కంతలో దాచిపెడితే, రాత్రికి వాడ మాటుమణిగాక — తీసుకోవచ్చుగా! ఎర్రరాయి బంగారపుటుంగరం! తన కోర్కెలకు ఆలోచనలకు—ఇది శుభసూచన. ఈ ఉంగరం అమ్ముతుంటే — ఎట్లాలేదన్నా వందరూపాయలు వొస్తాయి! ఆ వంద రూపాయలతో ...!"

"ఏరా. దొరకలేదుట్రా?" అన్నాడు సిల్కులాల్చీషోకిలా రాజు.

"చూస్తున్నాను బాబూ!"

మల్లన్న ఆ వుంగరాన్ని మురుగుకాల్వలో —పాచిపోయిన రెండు ఇటుకరాళ్ల సందులోకి నెట్టాడు. ఆ సందులో యింత బురద కుక్కాడు. అయిదునిమిషాలసేపు వెతికినట్టు నటించాడు—

"దొరకలేదు బాబూ!" కేక వేశాడు.

"దొరక లేదా? దొరక్కపోవడమేమిట్రా నిద్రమొహమా! నా కళ్ళముందే వారి కాల్వలో పడితేనూ—" అన్నది సిల్కు లాల్చీ ఎగిరెగిరిపడుతూ.

"మీ కళ్ళముందే-ఉన్న బురదనంతా కెలికితినిగదండీ! మురుగునీటి ప్రవాహానికికొట్టుకుపోయి వుంటుంది. నాలుగు గజాలు అవతల కెళ్ళి వెతుకుతాను," అన్నాడు మల్లన్న తన దేమీ తప్పు లేదన్నట్టు.

"ఏడువ్" అన్నది సిల్కు లాల్చీ,

ఆ మురుగు కాలువంతా కెలికి - దురంధాన్ని వీధిలోకి విసరి వేశాడు మల్లన్న. దొరకలేదు ఉంగరం.

"పోతేపోయిందిలే వెధవ ఉంగరం! మా రాజకమల కిచ్చానని అనుకుంటాను. ఇదో తెక్కా!' అనుకున్నదా సిల్కులాల్చీ.

వొంటి నిండా బురదతో బయటకొచ్చాడు మల్లన్న. దారిన పోతూన్న పంది ఒకటి వింతగా చూస్తూ దగ్గర కొచ్చింది. 'ఛీ, పో' అని దాన్ని అవతలకి కొట్టాడు.

"బాబూ! రూపాయి," అన్నాడు సిల్కు లాల్చీ దగర.

"ఓ. కష్టపడ్డావు. తీసికోరా!" సిల్కులాల్చీలోంచి తీసి రూపాయి బిళ్ళ ముఖాన విసరి వేశాడు.

రూపాయి బిళ్లవంక చూసి ఎన్నాళ్ళయింది! మల్లన్న హృదయం సంతోషంతో సముద్రమైంది. తన మోసానికీ, నేర్పుకూ, నటనకూ గర్వపడ్డాడు.

—ఇంతే లోకం తీరు! న్యాయంగా, సత్కారంగా 'అయ్యా! ఒక కానీ అంటే ఉంగరాల చేతితో విదలించి కొటి పైగా తిట్టాడు; ఇప్పుడేమైంది - అయ్యగారి పని! అటు ఉంగరమూ పోయింది ఇటు రూపాయీ వూడింది! ముందుగా ధర్మబుద్ధితో 'కానీ' దానంచేసి వుంటే-ఈ అనర్థంచుట్టు కోకపోనుగా! పక్క కొటుకు చెప్పుదెబ్బ! అన్నట్టు శాస్తి బాగానే జరిగింది. తన మొదటి విజయం ఇదే! ఇట్లా తను రోజుకో వందరూపాయలు సంపాదించదూ! ఆ ఉంగరం రాత్రి పన్నెండు కాగానే తీసికోవాలి! మరునాడు ఉదయమే దాన్ని 'బేరం' పెట్టాలి. బేరం వందరూపాయలకు పైసలు చేయాలి.ఆ వంద రూపాయలు ఏంచేసేట్టు? ఏం చెయ్యలేడు తను?...అనుకుంటూ మల్లన్న బందరు కాలువ వొడ్డుకెళ్లి కాళ్ళను ఉన్న బురదంతా శుభ్రంగా కడుక్కొని హోటలు కొచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

సర్వరు మల్లన్న కేసి ఎగాదిగా చూశాడు ంజను కాలలోని ఖడమృగంకేసి పిల్లవాడు చూసినట్టుగా?

"రెండు గులాబ్ జామ్ లూ, మూడు ఇడ్లీ..."

"జేబులు చూసికొనే ఆర్డరు ఇస్తున్నావా?" అన్నాడు సర్వరు తెలివిగా అన్నాననుకొని నవ్వుతూ.

"ఉహుం! నీ ముఖం చూసి ఆర్డరు ఇస్తున్నాను" అన్నాడు మల్లన్న వెక్కిరిస్తున్నట్టుగా.

పెనంమీద పెసరట్టు మాడినట్టుగా మాడింది-సర్వరుముఖం. వాడు 'పిచ్చివాడో', 'మంచివాడో' సర్వరు తేల్చుకో

(55 వ పేజీ చూడండి)



ఇప్పుడు! పామొలివ్-
మీ సౌందర్య పోషణ కొరకు
భారతదేశపు అపూర్వమగు సౌందర్య పోషక తైలములతో తయారైనది

ఈ రోజునుంచే ఈ ఒకదానిలో, రెండు ఇమిడివున్న దానితో సౌందర్య పోషణకుపక్రమించండి!

1. పామొలివ్ యొక్క మీగడవంటి సమృద్ధియగు నురుగుతో శరీరమును శుభ్రపరచండి. అదిదేహ మందలి మలినమును పోగొట్టి మీ చర్మ సౌందర్యమును కాపాడును.
2. సౌందర్యమును పెంపొందించె శుద్ధమైన సుగంధిత తైలములుగల పామొలివ్ సబ్బునువాడి మీ చర్మమును మృదువుగా, లేతగా మరియు యౌవ్వనవంతముగా ఉంచుకోండి.




పామొలివ్
సౌందర్యమునిచ్చు సబ్బు

క్రొత్తది! దీని తాజాయైన పూల సువాసన చాల సేపు ఉంటుంది.

PAO.16/13 P

# కుక్క-కాటుకు చెప్పుదెబ్బ

(35-వ పేజీ తరువాయి)

లేక ముందే-లోపల వంటవాడు పెనంమీద పెసరట్టు 'చుయ్' మనిపించాడు.

జేబులోంచి రూపాయిబిళ్ళ తీసి చిటికెతో ఘల్లున మ్రోగించి-జేబులో వేసుకున్నాడు మల్లన్న అందరూ చూస్తూండగా.

గులాబ్ జామ్ ప్లేటూ, ఇడ్లీలప్లేటూ అతని ముందు పెడుతూ-"ఎక్కడ దొంగలించావు ఆ రూపాయి?" అన్నాడు సర్వరు ఉండబట్టలేకనూ, వాడిమీద దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనూ.

"మీ బాబు జేబులోంచి—" అన్నాడు మల్లన్న వాడి కత్తిలాగ చూస్తూ.

సర్వరు తేలుకుట్టిన దొంగలాగ, కుక్కిన పేనులాగ-మాట్లాడితే ఒట్టు!

మల్లన్న మూడు పావలాలవరకూ తిని, బిలు చెల్లించి-అణా బెట్టి కిళ్ళీ, అణాతో బర్ కిలీ సిగరెట్టూ, మిగతా బేడారణా తాజ్ మహల్ బీడీలూ కొనుక్కుని ఏలూరు రోడ్డుకు వొచ్చాడు.

ఏడ్పు ముఖం కడుక్కున్నట్టుగా రోడ్డుమీద పడే సాయంత్రపు ఎండ—మాయమైంది. అడవిలో చెట్లు గుబురుగా అల్లుకున్నట్టు ఆకాశంపైన మేఘాలు నల్లగా గుమిగూడాయి. దిటంగా వర్షం కురిసే సూచనలను దట్టమైన మేఘాలు ప్రకటిస్తున్నాయి. అదే ఎడారైతే, పట్టనడి అడవియైతే-చీకటి జడలు విరబోసుకొనేది! కాని మెర్క్యురీ ట్యూబ్ లైట్ల కాంతి-రాత్రిని పట్టపగలులాగ మార్చింది. '-మహల్' హోటలుముందు నిలబడ్డాడు మల్లన్న, ఆ మురుగు కాలవవంక చూశాడు సంతృప్తికరంగా.

హోటలుముందు నిలబడ్డాడన్న మాటే గానీ-మల్లన్న కానీ, అర్ధణా అడుక్కోవడంలేదు. అతని ఆలోచనలన్నీ ఆ ఉంగరం మీద ఉన్నాయి. వాడ మాటుమణిగాక ఆ ఉంగరాన్ని చేజిక్కించుకుంటే గానీ-మల్లన్న కంటిమీద కునుకుపట్టదు. ఆ ఉంగరాన్ని గూర్చి మల్లన్న కోర్కెలు. ఆకాశానికి నిచ్చెనలు వేశాయి; ఆలోచనలు ఒక్కోమెట్టు ఎక్కుతున్నాయి.

హఠాత్తుగా వర్షం వొచ్చింది చప్పుడు చేసుకుంటో రోడ్డుమీద జనం-తుపాకులు పేల్చినట్టు. పరారైనారు. రోడ్డుప్రక్క హోటళ్లలోకి, దుకాణాలలోకి మల్లన్న కిళ్ళీకొట్టు ప్రక్కనే మురుగుకాలవలోకి చూస్తూ నిలబడ్డాడు.

వర్షం జోరుగా కురుస్తోంది. తెల్లటి లైటు కాంతిలో-ఆవర్షం, ఆకాశాన్నుంచి నేలమీదకు తెల్లని తెర దించినట్టుగా ఉంది. రోడ్డుమీదపడే వర్షం-రోడ్డును నీళ్లుపోసి ఇంట్లో గచ్చును కడిగినట్టుగా కడుగుతూంది.

మల్లన్న జేబులోంచి బీడీ తీశాడు. తన పక్కన పంచీపట్టుకు నిలబడ్డ వ్యక్తిని-"అయ్యా! అగ్గిపుల్ల ఇస్తారా?" అని అడిగాడు మల్లన్న బీడీ చూపిస్తూ.

మూరెడు జుట్టుముడీ, బారెడు ఖద్దరు చొక్కా ధరించిన అతగాడు తోకతొక్కిన త్రాచులా ఎగిరి పడ్డాడు.

"వెధవా! అంతస్థులు తెలియకుండా నన్ను అగ్గిపుల్ల అడుగుతావురా! అడుక్కుతినే ముండాకొడుకా!" అని వేపకాయ తిన్నట్టుగా అరిచాడు.

మల్లన్న మనస్సు చివుక్కుమంది.

అతని అంతస్థేమిటి? తన అంతస్థేమిటి?-ఎవరి అంతస్థు ఏమిటైనా రోడ్డుమీద వెళ్తుతూ-వర్షానికి తడుస్తానని భయం కొద్దీ తనప్రక్క నిలబడ్డాడు గదా! అంత అంతస్తూ, అభిమానమూ, గౌరవమూ, పగవూ ప్రతిష్ఠలు యేడ్చినవాడు తన పక్కన నిలబడడమెందుకు! రిక్షా చేసుకొని లక్షణంగా ఇంటికి వెళ్ళవచ్చుగా! లేకపోతే వేడకొడు తనది కాదనుకుంటే-హోటలు లోపలకెళ్ళి 'రాజా' గా కాఫీ త్రాగవచ్చుగా!-ఈ జుట్టుముడిగాడికి అంతస్థేమిటి? 'మాటలు కోటలుదాటతాయిగానీ, అడుగు ముందుకు వేయలేదు' అన్నట్టు క్రియగా లేకపోయినా మాటలు మటుకు అంతస్థులను నిర్మిస్తాయి. కాని అతనిమీద కోపం తగ్గలేదు మల్లన్నకు.

"బాబుగారూ! తమ ఇల్లెక్కడ? అన్నాడు మల్లన్న ఆ జుట్టు ముడి నుద్దేశించి. జుట్టుముడి అటూ ఇటూ కదిలింది - గాలికి. చెట్టునవున్న గొమ్ముల కొమ్మయే కదిలినట్టుగా.

"ఏంరా! మా ఇంటికి కన్నమేస్తావా?

"లేదు, బాబూ! నిప్పడిగాను."

"ఆఁ! ఏమిట్రా! నువ్వు అనేవాడక్క-పళ్లు రాలాయి! వొళ్లు వాచిపోతుంది! కటకేస్తా! నేనెవరో తెలుసా! ఏయ్! పోలీసు!........ ఎక్కడ!" జుట్టుముడి చిందులు త్రొక్కింది!

మల్లన్న నవ్వుతూ అక్కడ్నించి తప్పుకున్నాడు ఆ వర్షంలోనే. జుట్టుముడి వ్యక్తి నిశ్చేష్టుడై నిలబడ్డాడు వాడివంక చూస్తూ. నిజంగా వీడు నిప్పడిగే మాత్రపు వాడే! తెగించినవాడికి మంచీ-చెడూ ఏముంది? ఖర్మగాని. వీడితో తానెందుకు తగవు పెట్టుకున్నాడు? ఒకవేళ వీడికి తన కొంప తెల్సునేమో!

వర్షం వెలిసింది.

రోడ్డుప్రక్కన వాననీళ్ళు తెల్లని కాంతిలో మెరుస్తున్నాయి ముచ్చటగా. జుట్టుముడి వ్యక్తి పంచీ పట్టుకొని-వెనుక చూపులు చూస్తూవెళ్లాడు. '—మహల్' ముందుకు మళ్ళి వొచ్చాడు బీడీ కాల్చుకుంటూ మల్లన్న.

ఆరోజు మల్లన్న ఎంతో ఆనందంగా ఉన్నాడు. ఆనాటినించీ అతని జీవిత పంథాయే మారబోతూంది. కడుపునిండా తిండి దొరికింది; కిళ్ళీ నమిలాడు; సిగరెటు కాల్చాడు; బీడీలున్నాయి- అన్నిటికీ మించింది వందరూపాయిల వుంగరం లభించబోతూంది. ఆ ఉంగరం తన జీవితమార్గాన్ని మారుస్తుందని నమ్మాడు మల్లన్న. తన ఆలోచనలు ఆచరణలోకి రావడానికి - ఉంగరం లభించడంతో నాందీ వాక్యం ముగిసినట్టే! -అనుకున్నాడు. తనజీవితానికి దాపులోనే మంచిరోజులున్నాయని ఆశపడ్డాడు అతను.

రాత్రి తొమ్మిదిగంటలు దాటాయి.

మల్లన్న అక్కడే కూర్చున్నాడు.

—మిగతా వచ్చేవారం]

అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904) మలకపేట బిల్డింగ్స్, అజంపూరామార్కెట్ వద్ద హైద్రాబాద్-2.(దక్కన్) A. P.

పండిత డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

Diamond 1898 1958 Jubilee

ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్ మదరాసు-17.

# కుక్క కాటుకు చెప్పు దెబ్బ

## తాళ్ళూరు నాగేశ్వరరావు



(గతవారం తరువాయి)

దాపులోని టాకీసు దగ్గర రెండో ఆటకు జనం చేరారు. ఇంకా మొదటి ఆట విడిచి పెట్టలేదు. ఆ జనాన్ని చూసి—తను సినిమా చూసి ఎన్నాళ్ళయిందని ప్రశ్నించుకున్నాడు మల్లన్న. అయితే నేం? రేపట్నుంచీ— రోజూ సినిమాలు చూడొచ్చు దివ్యంగా. రిజర్వుడుకెళ్ళి సోఫాలో మెత్తగా కూర్చోవొచ్చు! ఈ ఒక్క రాత్రికి తను ఓపికపడితే సరి. కావాల్సినంత ఐశ్వర్యం అనుభవించవొచ్చు! తను పెళ్ళి కూడా చేసికోవొచ్చు. అదో బ్రహ్మాండమూ! తనకొచ్చిపడే డబ్బుకు చక్కని భార్య లేకపోతే–రాణింపు లేదుగా! తను పెళ్ళి చేసుకుంటాడు–అందమైన ఇరవైయేళ్ళ యువతిని. అందమైన పెళ్ళామూ, మూడంతస్తుల రంగుల మేడా, నల్లకారూ, మూడు లక్షల బ్యాంకు ఎకౌంటూ... ఇంకా ఏం కావాలి తన జీవితానికి!

గొంతెమ్మ కోరికల నూతిలో ముఖం చూసుకుంటూ వుండగా మల్లన్న వీపు ఎవరో తట్టారు. పోలీసేమోనని ప్రాణాలు పోయేట్టు ఉలిక్కిపడాడు.

"ఏంరా? మల్లాయ్! ఇక్కడ బీటు వేశావ్" అన్నాడు మిత్రుడు రామన్న.

"ఏం లేదురా!"

"ఇవ్వాళ నీ ముఖం అదోరకంగా వుందే! ఏమన్నా చేయి తడిఅయిందా!"

"లేదురా! మామూలుగానే వున్నాను."

రామన్న ఆవులిస్తే పేగులు లెక్కబెడతాడు. వాడికో కాలు కుంటిగానీ–లేకపోతే విజయవాడ పట్టణాన్ని సగాన్ని లేపి మరో చోట పెట్టకపోయేవాడా! వాడంత కొలాంతకుడు. పూటకో వేషం వేస్తాడు! ఇరవై రెండుసార్లు జైలుకు వెళ్ళివొచ్చాడు. మల్లన్న పన్నెండుసార్లే జైలుకు వెళ్ళాడు.

"వెళదాం పదరా!" అన్నాడు రామన్న.

"ఎక్కడికి?"

"సుబ్బులు దగ్గరకు నిన్ను తీసికొని పదింటికల్లా పామారంగం చౌకు దగ్గరకు రమ్మన్నాడు."

సుబ్బులు వాళ్ళకు గురువు.

"ఎందుకు?"

"ఎందు కేమిట్రా వెర్రి నాగన్నా! ఈ రాత్రికి మిాటింగు వుందిగా!"

వాళ్ళ భాషలో మీటింగు అంటే దొంగతనానికి వెళ్ళటం.

"ఎక్కడ?"

"మొగల్రాజపురం మొగదల్లోనే! ఈ రాత్రి ఈ దొంగతనాన్ని జయప్రదంగా ముగించామంటే నెలరోజులు ముగ్గురికీ కరువుండదురా! గురువుగారు నిన్ను తీసికొని రమ్మన్నారు" అన్నాడు రామన్న– మల్లన్నను కొంచెం దూరంగా మనుషులు లేని రోడ్డుమీదకు తీసుకెళ్ళి.

"నేను రానురా!"

రామన్నకు తేలుకుట్టి నట్టయింది.

"ఏం? ఎందుకనీ!"

"సాయంత్రమే నిర్ణయించుకున్నాను. దొంగతనం చేయగూడదని!"

రామన్నకు ఈ దఫా మండ్రగబ్బ కూడా కుట్టినట్టయింది.

"ఏం? ఎందుచేత!"

"ఇప్పటికి తెలుసుకున్నానురా, రామన్నా! మనం ఇట్లా దొంగతనాలుచేసి, జైళ్ళకెళ్ళి – ఎన్నాళ్ళు బ్రతుకును ముందుకు తొస్తాంరా! ఇవాళనించి నీతిగా, నిజాయితీగా బ్రతకదల్చుకున్నాను. అందులో బ్రహ్మానందం ఉందిరా!" అన్నాడు మల్లన్న తల క్రిందకు దించి, రామన్నకేసి సూటిగా చూడలేక.

"ఒరేయ్! మల్లాయ్! నువ్వు బైరాగుల్లో కల్సిపోతావురోయ్! నీ బ్రతుక్కి బంక్ బూజేదే గతి!"

లక్ష్మీటాకీసులోని సినిమా మొదటి ఆట వొదిలారు. జనప్రవాహం రోడ్డునంతా ఆక్రమించుకుంది.

మల్లన్న దొంగతనానికి రానని ఖచ్చితంగా చెప్పాడు. ఆ ఉంగరంకంటె – ఆ రోజు దొంగతనమేముంది? అనుకున్నాడు. కాని రామన్న జలగలాగ మల్లన్నను పట్టుకున్నాడు. మల్లన్న కబుర్లు చెబుతూ '– మహల్' హోటలుముందుకు తీసికొచ్చాడు. అప్పుడే హోటలు కట్టివేస్తున్నారు. ఇంకో అరగంటవుంటే ఆ కిళ్ళీ కొట్టు యజమాని కూడా కొట్టు మూసివేసి ఇంటికెళతాడు. ఇక అప్పుడు తన పని సులభం!

రోడ్డుమీద జనప్రవాహం కదిలిపోయింది. '– మహల్' హోటలు ఎదురూగా సిటీ బస్సుస్టాండు గట్టుమీద చతికిలపడ్డాడు మల్లన్న. రామన్న కూడా బరువుగా చెంతనే కూలబడ్డాడు. మల్లన్న గుండెలో పరుగెత్తే మెయిల్–పట్టాలు తప్పి క్రిందపడింది.

"ఒరేయ్! రామాయ్! నువ్వెళ్ళి గురువుగారితో చెప్పు – నేను రాను అన్నానని. అదీగాక ఇవాళ వొంట్లో బావుండలేదు." ఇరవై ఒక్క లంకణాల టైఫాయిడ్ వొచ్చినవాడి ముఖం పెట్టి, గొంతుమార్చి అన్నాడు మల్లన్న.

"ఈ పప్పులు నాదగ్గర వుడకవురా మల్లన్నా! నువ్వు వొస్తే రా మర్యాదగా– లేకుంటే నేనూ వెళ్ళను. ప్రోగ్రాం ఇవాళ క్యాన్సిల్"

మల్లన్న నోరు పడిపోయింది చప్పగా. ఇద్దరూ మౌనంగా గడిపారు కొన్ని నిము

# ★ కుక్క కాటుకు చెప్పుదెబ్బ ★

పాలు. రామన్న ఎలక్ట్రిక్ స్తంభానికి చేరగిలి పడుకున్నాడు - ఇక తాను లేచేది లేదన్నట్టు. గిద్దెడు ఆముదం త్రాగినట్లయింది మల్లన్నకు. ఈ పీడ యిప్పుడు దాపురించిం దేమిట్రా, బాబూ! ఎట్లా ఈ పీనుగ ముఖం మీద్ని తప్పించుకోవడం! కొంపదీసి ఏమైనా పసిగట్టాడేమిటి? అయితే, చచ్చినట్టే! అవకాశం లేదు. ఎట్లా పసిగడతాడు? ఆ సంఘటన జరిగినప్పుడు వాడు లేడుగా!

"మల్లన్నా!" తీరిగ్గా పిలిచాడు రామన్న పేవ్‌మెంటుమీద శ్రీ మహావిష్ణువు పోజులో పడుకొని.

"ఆఁ!"

"సాయంత్రం మురుక్కాల్వలోని ఉంగరం దొరకలేదా?"

మల్లన్న ప్రాణం కడబట్టింది. మాట గొంతులోంచి వూడి బయటకురాలేదు.

"ఏం? మాట్లాడవేం, మల్లన్నా! ఉంగరం దొరకలేదన్నమాటేగా!"

"ఉహూఁ! లేదు—" మల్లన్న మాట వొణికింది చలిజ్వరం వొచ్చినవాడి మాటలా.

"నిజంగా. నువ్వెక్కడేనా దాచావా!" అన్నాడు సంశయాత్మకంగా రామన్న.

"ఛి, ఛీ, అంత టక్కరితనానికి ఎన్నడూ దిగలేదే!...మన కష్టానికి రూపాయి యిచ్చాడుగా!"

రామన్న నమ్మలేదు మల్లన్నను. మల్లన్నకు అర్థంకాలేదు. ఈ విషయం రామన్నకెట్లా తెలిసిందో!

"మరి ఆ వుంగరం ఏమైనట్టు? అన్నాడు రామన్న 'లా' పాయింట్ తీస్తూన్నవాడిలా.

"వాడిముఖం. నా అనుమానం అసలా వుంగరం ఆ మురుకు కాల్వలో పడలేదని, ఎక్కడో పోగొట్టుకొని, ఏ భామామణికో కానుకగా సమర్పించో-మర్చిపోయి, ఇక్కడే పోయిందంటాడు. లేకపోతే కళ్ళముందు కాలువలోపడ వుంగరం దొరక్క ఏమౌతుంది!" దీర్ఘం తీసాడు మల్లన్న.

"కప్ప నోట్లో పడిందేమో!"

"నీముఖం! ఎక్కడేనా కప్పలు ఉంగరాలు మింగుతాయటరా!"

"నీ తెలివి తెల్లవారగట్ట చావా! కప్పల్లో ఎంత నాగరికత పెరిగిందనీ! బంగారం విలువ వాటికీ తెల్సివుంటుంది—"

మలన్న మాట్లాడలేదు. ఆలోచనలు గుండెను కుమ్మివేస్తున్నాయి. ఎట్లాగైతే నేం రామన్న గాడు, పసిగట్టాడు. 'కప్ప' అంటాడు తననుగురించి / వ్యంగ్యంగా అంటున్నాడేమో! వాడు కాలాంతకుడు. గురువుగారికి టోపీ పెట్టగల సమర్థుడు. తను యామరిస్తే వుంటే — ఆ వుంగరం కాస్తా వీడు కాజేస్తాడు. తన అదృష్టపు విసరి బోరా పడుతుంది! ఎలాగైనాసరే విడ్ని యిక్కడ్నుంచి వెళ్ళగొట్టాలి! ఎట్లా? ఎట్లా వీడికి టోపీ తగిలించటం! తనగుట్టు తెలిసికొనే ఇక్కడ తిష్ఠ వేశాడు. ఏదైనా ఘాటు ఉపాయం ఆలోచించి ఇక్కడ్నుంచి సాగనంపాలి ఎట్లా?

ఆలోచించాడు మల్లన్న అయిదు నిమిషాలసేపు. రామన్నా ఆలోచనలో పడ్డాడు.

ఆకాశంలో తోకచుక్క పొడుచుకొచ్చినట్టు—ఒక ఆలోచన పొడుచుకొచ్చింది.

"రామన్నా!"

"ఏం మల్లన్నా!"

"మధ్యాహ్నం ఒంటిగంటకు చెట్లబజార్లో సుబ్బి అగపడ్డదిరా. నీకు కనబడలేదేమిటి!"

రామన్న గబుక్కున లేచి కూర్చున్నాడు. అది వాడి ప్రియురాలు. వాడి ముఖంలో హుషారుచూసి తన పాచిక పారుతుందనుకున్నాడు మల్లన్న.

"లేదురా. ఏమన్నదీ!"

"ఏమనటమేమిట్రా చచ్చువెధవా! నిన్నెప్పుడో చచ్చులిపాయసరుకు క్రి... జమకట్టింది."

"ఏడ్చావ్. నేను గొప్పరసికుణ్ణి రోయ్!"

"మాటల్లోనా!"

"ఏమన్నదేమిటి!"

"దాని మొగుడు లారీలో మంగళగిరి వెళ్ళాడుట. ఈ రాత్రికి రాడుట. నిన్ను రమ్మంది సంయ్యాటకు."

"నిజమా!" ఎగిరి గంతేశాడు.

"నిజం! ఏ వొట్టుబడితే ఆ వొట్టు!"

"ప్ట్. లాభంలేదురా! మంగళగిరి ఇక్కడకు ఎనిమిది మైళ్ళురా! వాడు ఏక్షణాన్నైనా వొచ్చినా రావొచ్చు. పట్టుబడ్డావంటే రెండోకాలుకూడా తొలగదీస్తాడు. నే పోనురా దానిదగ్గరకు" మళ్ళీ పడుకున్నాడు. రామన్న.

మల్లన్న నాలిక కొరుక్కున్నాడు మంగళగిరి చెప్పినందుకు. ఏ చిలకలూరిపేట అని చెప్పివుండాల్సింది! ఎటా! వీడు కదలడు. ఉంగరాన్ని కాజేయాలనే సంకల్పంతో ఉన్నాడు. తానే ఎత్తుకు పైఎత్తు వేయా...



పీడి కంటో గుప్పెడు కారంజల్లి ఆ ఉంగరాన్ని ఖళం చేసికోవాలి. ఏమనుకున్నాడో! చూపాడుగా-తడాఖా!

మళ్లీ ఆలోచించాడు మల్లన్న పదినిముషాలపాటు.

"రామన్నా!"

"ఏం అన్నా!"

"ఇప్పుడు టైం ఎంతైంది!"

"ఏం? నిద్రపోతావా? ఫో. హాయిగా. కావాలంటే నే మేల్కొని వుంటాలే!"

"మేల్కొని నువ్వేం చేస్తావు, గాడిదల్ని కాస్తావా?"

"ఉహూఁ! గాడిద కొడుకుల్ని కాసాను."

"ఏడ్చావ్ కానీ. నాకో దిగులేస్తుందిరా!"

"ఏమిటి?"

"మనం గురువుగార్ని కలుసుకోపోతే, కొప్పడతాడేమో!"

"నేను ముందుగానే చెబితినిగదా!"

"అయితే మాటింగు కెళదామా?"

"నీ ఇష్టం!"

"వెళదాం పద."

ఇద్దరూ లేచారు. పామారంగం చౌకులో గురువు సుబ్బుల్ని కలుసుకున్నారు. ఒక పెట్టెకొట్టు చాటున జేరారు. వేసుకున్నారు ప్లాను. కాఫీహోటల్లో టీ త్రాగారు. ఆయుధాల్ని సర్దుకున్నారు. ఏలూరురోడ్డు పుచ్చుకున్నారు. మొగల్రాజపురం మొగదల్లోకి వెళేటప్పటికి పదకొండూ ముప్పావు అయింది. కన్నం వేయడమూ, కన్నందగ్గర కాపలావుండటమూ రామన్న వంతు, కన్నంలోంచి ఇంట్లో జొరబడడమూ, వస్తువుల్ని తీసికొనిరావడమూ గురువుగారి వంతు, వీధిలో మనుషుల్నీ, పోలీసుల్నీ కనిపెటడం మల్లన్న వంతు.

గురువుగారూ, రామన్నా కన్నం వేస్తూండగా, వీధిలో కాపలావున్న మల్లన్న మెల్లగా జారుకున్నాడు. తిరిగి ఏలూరు రోడు ఎక్కాడు. గబగబా నడిచి విజయా టాకీసుమీదుగా '—మహల్' హోటలు దగ్గర కొచ్చాడు. అక్కడ జనం ఎవ్వరూ లేరు. ముసలికుక్క ముటుకు పడుకునివుంది ముగురుకాల్వ ప్రక్కన. మల్లన్న ప్రాణం లేచివొచ్చింది. హృదయం సంతోష సముద్రమైంది. చుటూ పరికించాడు; తనని ఎవ్వరూ కనిపెట్టటలేదని తెల్సుకున్నాడు. మురుగుకాల్వలోకి దిగాడు. రెండు ఇటుకరాళ్ళమధ్యనగల బురదను తీశాడు. ఉంగరం కోసం వెదికాడు.

ఎర్రరాయి బంగారపు టుంగరం లేదు.

ఏమైంది?

ఎవరు తీశారు?

మల్లన్న గుండెల్లో మురికినీరు చేరింది. బుర్రలో బురద పేరుకుపోయింది. కొన్ని క్షణాలపాటు నిశ్చేష్టుడై నిలిచిపోయాడు! ఊహాలోకం పైన చీకటిఆవరించింది; గాలిలో మేడలు-చెట్లనుంచి ఆకులు రాలినట్టుగా, రాలిపడినయ్. జరిగినదగాతో, వంచనతో, అవమానంతో, ఆశాభంగంతో—మల్లన్న వొళ్లు కుతకుత లాడింది. పొయ్యిమీద అన్నపుకుండలోని మెతుకులవలె. గుండె అగ్నిపర్వతమైంది; కళ్లు అగ్నికణాలైనవి.

...ఎంత మోసం! ఎంత టక్కరి! ఎవడు తీశాడు? ఎన్ని గుండెలు? ఇంత పచ్చి కలియా! ఛి. ఛీ. లోకమంతా దొంగల మయం. దొంగల్లో ఎంత నేర్పూ, టక్కరితనం — బలిసిపోయాయి. తను సాయంత్రంనించీ కనిపెడుతూనే ఉన్నాడుగా. రామన్నగాడు తీశాడా? ఏమో! ఎవడు చూశాడు! అసలు వాడికా విషయం ఎట్లా తెలిసింది! ఏముంది? ఎవరో చెప్పి వుంటారు! విజయవాడ నగరంలో ఏ క్షణం ఏ దొంగతనం, టక్కరితనం, ఖూనీ జరిగినా వాడికి తెలుస్తాయిగా. ఈ విషయం తెలియడంలో వింత ఏమీ లేదు. కాని వాడే తీసి వుంటాడా! అసలు తను దాచినట్టు ఎట్లా తెలిసింది! తన బుద్ధిప్రకారం వూహించి వుంటాడు. అయినా వాడు తీయటానికి అవకాశం ఎక్కడిది? వాడివెంట తను ఉన్నాడుగా...! మరెవడు తీశాడు! ఎవడో తనలాంటివాడే — కనిపెట్టి కక్కుర్తిపడి వుంటాడు. కోడిపీక నులిమి వేసినట్టు - వాడి పీక నులిమెయ్యడూ తను.

ఈ విజయవాడలో ఇంత విద్య నేర్చిన దొంగెవడు? ఛి ఛీ. లోకం అంతకంతకీ పాడైపోతూంది. ప్రతివాడూ దొంగే! అంతా రేచుక్క-పగటిచుక్క వారసులు; టక్కరితనంలో ఇసుకతక్కెడ-పేడతక్కెడ తమ్ములు; అగ్గిరాముడూ, దొంగరాముడూ, భలేరాముడూ-అన్నలు! ఇవాళ లేచిన వేళ మంచిదికాదు. తన ఆలోచలనకు మొదట్లోనే ఎదురుదెబ్బ తగిలింది! ఏం చేయడం? అక్కడ ...వాళ్ళు దొంగతనంచేస్తూ వుంటారు. తను ఇక్కడ చెవితెగిన కుక్కలాగా, కుక్క కరచిన పిల్లవాడిలాగా—ఏడ్వడం మంచిది కాదు. రెంటికీ చెడ్డ రేవడి అన్నట్టు తను అవ్వకూ బువ్వకూ చెడడం మంచిదికాదు. ఈ విధవఉంగరం పోతేపోయిందిలే ... దొంగతనంలో ఇలాంటి ఉంగరం తనకి దొరకవచ్చునుగా! తను సమయానికి అక్కడ లేకపోతే వాళ్లు వాటా యివ్వరు. తను త్వరగా అక్కడకు చేరుకోవటం మంచిది.

జారిపోయిన ఆశల్ని - మళ్లీ పెనవక్కలాక్కుంటూ, గాలిలో రాలిపోయిన పేకమేడల్ని మళ్ళీ కట్టుకుంటూ-మల్లన్న మొగల్రాజపురం మొగదలకి చేరాడు. తను కావలి




# చెలాకైన యువతి

...పనిలో చురుకుగా ఉంటుంది మరియు స్నేహితులతో సరదాగా కాలము గడుపుతుంది




ఆమె వాడేవి. రోజంతా పనిచేసిన తరువాత హాయినిచ్చే స్నానమునకు, ప్రత్యేకమైన నూనెలు చేర్చబడిన యు-డి-కోలోన్ సబ్బు మరియు ఆమె సహజ లావణ్యమును తిరిగి యిచ్చే యు-డి-కోలోన్

**తాతావారి యు-డి-కోలోన్ మరియు యు-డి-కోలోన్ సబ్బు**

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్




# కుక్క కాటుకు చెప్పు దెబ్బ

వున్న ఎలక్ట్రిక్ స్తంభందగ్గర కెళ్లాడు. ఏమీ జనసంచారం లేదు.

—చచ్చువెధవలు. కన్నంలోంచి ఇంకా వొచ్చినట్టులేదే! నిద్రమొహంవాళ్లు దొంగతనానికి వెళ్ళి-ఏమైనా తినేది దొరికితే అక్కడ తిని నిద్రపోతున్నారేమో! తను కూడా కన్నంలో జొరబడి వుండాల్సింది. కాని ఆ ఉంగరంవల్లనే తను బయటవుండిపోవాల్సివచ్చింది-అనుకున్నాడు మల్లన్న విసుగ్గా తల గోక్కుంటూ.

ఇంతలో పోలీసు విజిల్ వినపడ్డది దగ్గరగా. ఉలిక్కిపడ్డాడు మల్లన్న. తలవెనక్కి తిప్పేసరికే పోలీసు చేతులు-పెనవేసికున్నాయి. ఇద్దరు పోలీసులు పరుగెత్తుకొచ్చారు.

"ఎక్కడరా మీ వాళ్ళు" అన్నాడు త్రీ ఫైవ్.

మల్లన్న నోటికి పక్షవాతం వొచ్చింది.

గురు శిష్యులు పోలీసు విజిల్ విని వంటగదిలోంచి-కన్నంలోంచి బయటికొచ్చారు. ఫోర్ నాట్ నైన్సూ, సిక్స్‌నాట్ ఫోరూ వాళ్ళ ఇద్దర్నీ లంకించుకున్నారు.

"ఓరి బ్రహ్మదేవుడా! ఎన్ని కష్టాలు తెచ్చిపెట్టావురా! పోయినవాడ్ని ఆపళంగా పోయినా బాగుండేదే! మళ్లీ నన్ను యీ సంకెళ్లలోకి ఎందుకు రప్పించావు? నీకు నేనేం అపకారంచేశాను! ఇంతకీ ఆ ఉంగరం యిన్ని కష్టాలపాలుచేసింది. దొరికినట్టే దొరికి-బురదమట్టలాగ జారిపోయి, జైల్లోకి తోయించింది. ఆ ఉంగరాన్నిగురించి ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు! ఆశలన్నీ నిరాశలైతే అయినై, కాని శ్రీకృష్ణ జన్మస్థానానికి దారితీసినైగదా! ఆ ఉంగరం గొడవలేకపోతే-నేనే కన్నంలోకి వెళ్లేవాడ్ని. ఈ నిద్రమొహాల్లాగా ముందు వంటగదిలోకి నేను వెళతానా! ఇంత ఆలస్యం చేస్తానా! ఖర్మ! ఈ బ్రతుక్కి యింక ఒడ్డుదొరకదు. పుట్టిల్లో, అత్తగారిల్లో అన్నట్టు-మళ్లీ అత్తగారింటికి వెళుతున్నాడు. ప్రపంచంపుట్టిలు. జైలు-అత్తగారిల్లు. ఈ బ్రతుకు ఇట్లా ఎన్నాళ్లు సాగుతుందో! రంగులమేడలూ, నల్లకారూ, అందమైన పెళ్లామూ, పట్టుపరుపు మీద నిద్రా, లక్షలతో బ్యాంక్ ఎకౌంటూ-ఈ జీవితానికి అందని ద్రాక్షపళ్లేనా! ఏమిటో..." అనుకున్నాడు మల్లన్న పోలీసులముందు నడుస్తూ.

మొగల్రాజపురం మొగదల్లో ఒక పూరి గుడిసెముందు పడుకున్న ముసలివాడు చెప్పు తీసికొని కుక్కవెంట పడుతున్నాడు. మరి ఏంచేసిందో ఆ కుక్క.

ఆ దృశ్యంచూసి — 'కుక్కకాటుకు చెప్పుదెబ్బ' అనుకున్నాడు మల్లన్న. ★